# ఆపరేషన్ సక్సెస్

– తమ్మిశెట్టి భుజంగరావు

ఆ రోజు సాయంకాలం అటెండ్ కావాల్సివున్న కేసు గురించి సీరియస్‌గా ఆలోచిస్తూ స్పీడుగా తిరుగుతున్న సీలింగ్ ఫ్యాన్‌వైపు చూస్తున్న రాజేష్ ముఖంలో నిన్న తన ఫ్రెండుతో కల్సి తను చేసిన క్రిటికల్ ఆపరేషన్ సక్సెస్ తాలూకు ఆనందం ఇంకా స్పష్టంగా కనిపిస్తూనే ఉంది.

తన హస్తవాసి మంచిదని ఎంతోమంది శిష్యరికం చేస్తామని తన దగ్గరగొచ్చారు. తనే ఒప్పుకోలేదు. తన దగ్గర నమ్మకంగా వున్న ఇద్దరు ముగ్గురు అసిస్టెంట్లు చాలు. ఏదైనా మేజర్ ఆపరేషన్ చేయవలసి వస్తే తన ఫ్రండు జగదీష్ ఎలాగూ ఉండనే ఉన్నాడు. ఇంతమందిని తను చేరదీసి లేనిపోని తలనొప్పులు తెచ్చుకోవడం తెలివితక్కువ మాటెలావున్నా అసలుకే మోసం. ఈ ఊళ్ళో ఆ మాటకొస్తే ఈ చుట్టుప్రక్కల పది ఊళ్లల్లో ఇంతవరకూ తనకు పోటీగా ఎవరూ ముందుకు రాలేదు. వచ్చిన ఒకరిద్దరు కూడా తమ ధాటికి తట్టుకోలేక ఎటో వెళ్లిపోయారు.

గుమ్మంలో ఏదో అలికిడైతే అటు తిరిగి చూస్తూ ''హలో! జగదీష్! హౌ నైస్ టు సీయూ నౌ...కమాన్'' అంటూ ఆనందంతో బెడ్‌మీంచి లేవబోయి పక్కనేవున్న సెల్‌ఫోన్ రింగవడంతో దాన్ని చేతిలోకి తీసుకుని సుతారంగా చెవికానించి ''హలో! ఎవరు? నువ్వా? ఆపరేషనా? ఈవెనింగా! బి రెడీ...వా...వ్వాట్ ఓకే...జాగ్రత్త!'' సెల్‌ఫోన్‌ను పక్కనపెట్టి బెడ్‌మీంచి లేచొచ్చి జగదీష్‌ను సాదరంగా లోనికి ఆహ్వానిస్తూ సోఫాలో కూర్చోబెట్టి తనూ కూర్చున్నాడు ప్రక్కనే.

చాలా క్లిష్టమైన కేసు. ఎందుకో ఆ కేసును టేకప్ చేయడానికే భయంగా వుంది. ఆ కేసును ఎలాగైనాసరే అతనే టేకప్ చేసేట్టు చూద్దాం. ఎలాగూ ఆ ప్రయత్నంలో తప్పక ఫెయిలవుతాడు. ఆ తర్వాత సంగతి మనం చూసుకుందాం. ఏమంటావు?'' అడిగాడు రాజేష్, జగదీష్‌ను చూస్తూ.

''అదే...మన మురళి చేసాడు. ఈ రోజు ఈవెనింగ్ మనిద్దరం కల్సి అటెండవ్వాల్సిన కేసొకటుందిగా. దాని గురించి. సర్లే! అదేంటలా వున్నావు? నిన్నటి ఆపరేషన్ తాలూకు సంతోషం నీ ముఖంలో మచ్చుక్కైనా కనిపించడంలేదు. ఎనీథింగ్ రాంగ్? ఏదైనా ప్రాబ్లమ్!''

''అబ్బే...అదేంలేదు!'' మధ్యలోనే అన్నాడు జగదీష్ నిర్లిప్తంగా ఏదో ఆలోచిస్తూ.

జగదీష్ భుజంమీద చెయ్యేసి అనునయిస్తూ ఏం జరిగిందో చెప్పమన్నట్లు తలాడించాడు రాజేష్.

''మనం ప్రాక్టీస్ ప్రారంభించి ఎన్నాళ్ళయింది?'' వున్నట్టుండి చటుక్కున అడిగాడు రాజేష్.

''సుమారు పదేళ్ళు'' చెప్పాడు రాజేష్ వంటవాడు తెచ్చిచ్చిన హార్లిక్స్‌ను జగదీష్‌కు ఆఫర్ చేస్తూ.

''ఇన్నాళ్ళ మన వృత్తిలో ఎప్పుడైనా ఆప... రేషన్ అయినా ఫెయిలయ్యామా?'' ... జగదీష్ హార్లిక్స్ కప్పు అందుకుంటూ.

''లేదు...ఇవన్నీ ఎందుకడుగుతున్నావు ... కొంపదీసి మనకు పోటీగా ఎవరైనా కొత్త ప్రాక్టీస్ మొదలెట్టారా?'' అడిగాడు రాజేష్ ... అనుమానంగా.

''అవును. ఎవడో చంద్రశేఖర్ అట. ఈ... ఈ ఊళ్ళో కాలెట్టాడుట. ఎవరో చెప్తే తెలిసింది. దూరంనుండి మనిషిని కూడా చూసాను. ఆపరేషన్లు ఎలా చేస్తాడో తెలియదుగానీ అప్పుడే మన ఊళ్ళో పాపులర్ అయిపోయాడు'' చెప్పాడు జగదీష్ డీలాపడిన ముఖంతో.

''అలాగైతే మనకు మరీ మంచిది. మన ప్రాక్టీసు ముందు ఆ కుర్రకుంక ప్రాక్టీసు వెలవెలబోతుంటే మనకు మరింత పేరొస్తుందిగా?'' అడిగాడు రాజేష్.

''ముందు నేనూ అలాగే అనుకున్నాను. అసలు విషయం తర్వాత తెలిసింది?''

''ఏమని?''

''అతను కేసుని టేకప్ చేసి ఆపరేషన్ చేస్తే దేవుడు కూడా ఏం చెయ్యలేడుట. సెంటర్లో జనం చెప్పుకుంటున్నారు.''

''ఇలాగైతే మన చాప్టర్ క్లోజన్నమాట'' అంటూ తీవ్రంగా ఏదో ఆలోచిస్తూ వున్నట్టుండి సడెన్‌గా ''మనకింతవరకూ కుదరని కేసొకటి వచ్చింది గుర్తుందా?'' అడిగాడు రాజేష్.

''ఏది? ఆ బ్యాంకు మేనేజరు కేసా?'' ఏదో గుర్తొచ్చి అన్నాడు జగదీష్.

''అవును అదే. చాలా క్లిష్టమైన కేసు. ఎందుకో ఆ కేసును టేకప్ చేయడానికే భయంగా వుంది. ఆ కేసును ఎలాగైనాసరే అతనే టేకప్ చేసేట్టు చూద్దాం. ఎలాగూ ఆ ప్రయత్నంలో తప్పక ఫెయిలవుతాడు. ఆ తర్వాత సంగతి మనం చూసుకుందాం. ఏమంటావు?'' అడిగాడు రాజేష్, జగదీష్‌ను చూస్తూ.

''నీ ఐడియా చాలా బాగుంది. కానీ...మనం ముందొక పని చేస్తే?'' క్షణం ఆగాడు.


''ఏంటది?'' అడిగాడు కుతూహలంగా రాజేష్.

''ముందోసారి చంద్రశేఖర్ హస్తవాసి పరీక్షించడానికి వెళ్దాము. ఆ తరువాత చూద్దాం అతని సంగతి'' అంటూ సమాధానం కోసం ఎదురు చూడకుండా రాజేష్‌ని బయలుదేరదీసాడు జగదీష్.

బయటకొచ్చి స్కూటర్ ఎక్కారు. జగదీష్ నడుపుతున్నాడు. రాజేష్ జగదీష్ భుజంపై చేతులు ఆన్చుకుని కూర్చుండి ఏదో ఆలోచించసాగాడు.

మొన్నటికి మొన్న ఆ డియస్పీగారి కేసు ఏ సూపర్ స్పెషలిస్టు డీల్ చేయడానికి సాహసించని కేసును తామిద్దరూ సునాయాసంగా, విజయవంతంగా చేసి పడేసారు.

గతంలో ఓసారి ఏకంగా ఆరోగ్య శాఖ మంత్రి గారికే ఆపరేషన్ చెయ్యాల్సి వచ్చింది. అనుకోకుండా రైల్లో పనిమీద ముంబాయి వెళ్తున్న తాము అర్ధరాత్రి పట్టాలు తప్పినట్లు తెల్సి కంగారుగా బయటకొచ్చి చూస్తే ఏముంది? మంత్రి గారి అంగరక్షకులు హోరున కురుస్తున్న వర్షంలో క్రిందపడి గిలగిలా కొట్టుకుంటుంటే మంత్రి గారేమో ప్రక్కనే వున్న



పట్టాలమీద పడి మూలుగుతున్నారు బాధతో.

అటువంటి సమయంలో తాము తమ వృత్తికే మాత్రం భంగం వాటిల్లకుండా తమ విధిని విస్మరించకుండా మంత్రిగారిని దగ్గర్లోనేవున్న పాకలోకి తీసుకెళ్లి ఆపరేషన్ చేయడం జరిగింది.

ఆ మరుసటిరోజు మంత్రిగారు పేపర్లో తమ గురించి ఎంత ఇదిగా స్టేట్‌మెంట్ ఇచ్చారు? ఆ పేపరు కటింగ్ ఇప్పటికీ తమ దగ్గరే భద్రంగా వుంది.

"అదుగో....అతడే చంద్రశేఖర్" స్కూటర్ని పార్క్‌గా స్లో చేస్తూ చెప్పాడు జగదీష్.

చటుక్కున ఆలోచనల్నుండి తేరుకుని జగదీష్ చేయిపెట్టి చూపిస్తున్నవైపు చూసాడు రాజేష్. స్కూటర్ దిగి అటువైపు వెళ్లారు.

చంద్రశేఖర్ చాకులా మెరుస్తూ అందంగా కన్పించాడు. మనిషిని చూస్తే లోపలున్న ప్రాబ్లమ్‌ను టెస్టు చేయకుండానే చెప్పేయగల ఘనుడి లాగే వున్నాడు.

అక్కడేదో ఫంక్షన్ జరుగుతున్నట్టుంది. ఓ మూలగా చంద్రశేఖర్ ఎవరో అందమైన అమ్మయితో వ మాట్లాడుతున్నా జోకినట్టున్నాడు. ఆమె ఒకటే నవ్వు. ఆ సీను చూసిన రాజేష్, జగదీష్‌లకు పుండు మీద కారం జల్లినట్ట యింది. అసలే తమకు పోటీ అనుకుంటే మళ్లీ ఇదొకటా? ఈ వృత్తిలో వున్నవాళ్ళు అందంగా వున్నా, అందమైన అమ్మాయిల్తో పరిచయమైనా గొప్ప ఎస్సెట్ మరి! అందుకే తెగ వర్రీ అయిపోతున్నారు. అనుకోకుండా చంద్రశేఖర్ వీళ్లకేసి వచ్చాడు.

"హలో! మీరు చంద్రశేఖర్ అనుకుంటాను?" అడిగాడు రాజేష్ ఈర్ష్యగా చూస్తూ.

"అవునండి చంద్రశేఖరాన్నే. ఇంతకీ మీరు?" మధ్యలో వాళ్ళవైపు ప్రశ్నార్థకంగా చూస్తూ అడిగాడు చాలా పొలైట్‌గా.

"నా పేరు రాజేష్. ఇతను నా ఫ్రెండు జగదీష్."

"ఓహో మీరా! మిమ్మల్ని గురించి వినడమే గానీ ఎప్పుడూ చూడలేదండీ. ఎనీహౌ మిమ్మల్నిక్కడ కలుసుకున్నందుకు నాకు చాలా హేపీగా వుందండి" అంటూ రెండు చేతులెత్తి నమస్కారం చేయబోయి ఎందుకో మానుకుని ఇద్దరికీ షేక్ హేండిచ్చాడు చంద్రశేఖర్ సంతోషంగా.

షేక్ హేండిస్తున్న చంద్రశేఖర్ తమ నెత్తులమీద చేతుల్నుంచి పాతాళానికి తొక్కేస్తున్నట్లు ఫీలయిపోతూ "ముహూర్తం ఈరోజేనా?" అడిగాడు జగదీష్ తమ కొంపలు కూల్చడానికే ముహూర్తం పెట్టినట్లుగా ఒక నిర్ణయానికి వచ్చేసినవాడిలా.

"అవునండీ. ఏదో మీ అందరి కోపరేషన్ వుంటే.." అర్థోక్తిగా ఆగాడు.

"ఇంతకుముందెక్కడైనా అనుభవం వుండేదా?" అడిగాడు రాజేష్.

"ఏదో కొద్దిగానండి!"

"మరిక్కడికొచ్చారేంటి?" అడిగాడు జగదీష్ నొసలు

చిట్లిస్తూ.

''ఈ ఏరియాలో రిచ్ పీపుల్ ఎక్కువగా ఉన్నారని, ఇక్కడే సెటిలైపోతే మూడు కేసులు ఆరు ఆపరేషన్లుగా బ్రహ్మాండంగా వుండి జీవితం సాఫీగా సాగిపోతుందని ఎవరో చెప్తే వచ్చానండీ. హలో..'' అని ఎవరివైపో చూస్తూ గాల్లో చేతు లూపుతూ ''ఎక్స్‌క్యూజ్‌మి!' అంటూ జనంకేసి వెళ్లిపోయాడు.

చంద్రశేఖర్ ఇక ఈ ఊళ్ళోనే వుండిపోతే తామింతవరకూ సంపాదించుకున్నదంతా కూర్చుని తినవలసిందే. లాభంలేదు. అతన్ని ఏదో విధంగా అవసరమైతే బెదిరించయినా సరే ఈ ఊళ్ళో తమకు పోటీగా ప్రాక్టీసు పెట్టకుండా చెయ్యాలి? ఎలా? ఆలోచిస్తున్నాడు ఫంక్షన్‌కేసి చూస్తూ.

ఆ ఊరు తమ స్వంతమైనట్టు ఆ ఊళ్ళో వేరెవరూ తమను డామినేట్ చేయకుండా తమ వృత్తిలో తామే మకుటంలేని మరాజుల్లా వెలిగిపోవాలని చంద్రశేఖర్‌కి వ్యతిరేకంగా పావులు కదపడానికి రెడీ అయిపోయారు.

అంతా ఫంక్షన్‌లో హడావుడిగా తిరుగుతున్నారు. చంద్రశేఖర్ కోసం ఆత్రంగా అటూ ఇటూ చూసారు. జనంలో ఎక్కడా కనబడలేదు.

''ఒక పని చేస్తే?'' అన్నాడు.

''ఏంటది?'' ఆత్రంగా అడిగాడు రాజేష్.

''మనమే ఈ ఊళ్ళోంచి తప్పుకుని మరో చోట ప్రాక్టీసు పెడితే?'' అడిగాడు జగదీష్.

''ఫూలిష్‌గా మాట్లాడకు. మరోచోట ప్రాక్టీసు పెట్టి అక్కడ నిలదొక్కుకునేసరికి మన తలలు పండిపోతాయి'' అన్నాడు రాజేష్ కోపంగా జగదీష్‌ను చూస్తూ.

కొంచెం దగ్గరగా వెళ్లారు. చంద్రశేఖర్ జనం మధ్య ఏదో చేస్తూ రాజేష్, జగదీష్‌ల కంటపడ్డాడు. అంతే! రాజేష్, జగదీష్‌ల ఆనందానికి అవధుల్లేవు. అప్పటికే వాళ్ళ ప్లాను ఒక కొలిక్కి వచ్చేసింది. కమాండింగ్‌గా చంద్రశేఖర్‌ను దగ్గరకు పిల్చారిద్దరు.

దగ్గరకొచ్చిన చంద్రశేఖరాన్ని చూసి డైరెక్టుగా విషయంలోకి వస్తూ- ''మేమిద్దరం ఈ ఊళ్ళో గత పది సంవత్సరాలుగా చేతికి రక్తం అంటకుండా ఆపరేషన్లు మీద ఆపరేషన్లు చేసుకుంటూ హాయిగా బతికేస్తున్నాము. మా హస్తవాసి మంచిదేమో ఇంతవరకూ ఒక్క ఆపరేషన్ కూడా ...కాలేదు'' అంటూ క్షణం సేపు ఆగా...

చేతుల్ని కట్టుకుని వాళ్ళనే చూస్తుం... చంద్రశేఖర్.

''మన వృత్తిలో అసలే టెన్షన్ ఎక్కు... విషయం నీకూ తెల్సు. మాకు పోటీగా ... మరింత టెన్షన్స్ పెంచకు. అది మాకు, ... మంచిదికాదు'' ఏమంటావన్నట్లుగా ... చూసారు.

చంద్రశేఖర్ మాట్లాడకుండా నేల చూ... చూస్తూ ఉండిపోయాడు.

''అంచేత మరెక్కడైనా ప్రాక్టీసు పెట్టుకో. ... పదివేలు పడేస్తాము''' అంటూ నిర్లక్ష్యంగా జేబులో పర్సుతీసి పట్టుకున్నాడు రాజేష్ డబ్బు తీయడానికన్నట్లు.

నవ్వుతూ గింగిరాలు తిరిగిపోతున్న చంద్రశేఖర్‌ను చూస్తూ ''చూడమ్మా చంద్రశేఖర్! నువ్వు ఆపరేషన్ చేస్తుండగా మేము చూసామని సిగ్గు పడిపోకు. నువ్వు ఈ ఫీల్డులో ఆఫ్ట్రాల్‌గాడివి. మేమేమో ఎక్స్‌పర్టులం'' అంటూ పర్సులో చెయ్యిపెట్టి షాక్ తిన్నాడు రాజేష్.

ఆశ్చర్యం, అందులో డబ్బులేదు. ఉత్త పర్సు. లోపల పెట్టిన ఐదువందల కరెన్సీ నోట్లన్నీ మిస్సింగు. ఇద్దరికీ మతిపోయింది. ఎందుకో అనుమానం వచ్చి ఒకేసారి చంద్రశేఖర్ని చూసారు.

''మీరు పార్టులు కట్‌చేసి ఆపరేషన్లు చేస్తారు. అదే జేబులు కత్తిరించి పర్సులు కొట్టేస్తారు. నేనలా కాదు, పార్టులు కట్ చేయకుండానే ఆపరేషన్లు చేస్తుంటాను. అంటే, పర్సు, పర్సులాగానే వుంటుంది. అందులో మాత్రం డబ్బుండదు మరి. అదీ నా స్పెషాలిటీ. దటీజ్ చంద్రశేఖర్'' అంటూ అర్జునుడికి గీతోపదేశం చేస్తున్న శ్రీకృష్ణుడిలా నవ్వుతూ వాళ్ళను చూసాడు చంద్రశేఖర్.


అప్పటికే వాళ్ళకు నోటమ్మట మాట రాక గుడ్లప్పగించి చంద్రశేఖరాన్నే చూస్తుండిపోయారు.

''చూడండి! ఏ వృత్తిలోనేనాసరే....మొట్టమొదటగా గుర్తుంచుకోవాల్సిన విషయమొకటుంది. అదేంటో తెలుసా?'' అంటూ క్షణమాగి మళ్లీ వెంటనే ''తాడిని తన్నేవాడుంటే వాడి తలను తన్నేవాడు మరొడుంటాడు. మీకేమైనా డౌట్లుంటే నన్నొచ్చి కల్సుకోండి. అపాయింట్‌మెంట్ అక్కర్లేదు. ఫ్రీగా చెప్తాను పాఠాలు. గుడ్‌లక్...బైబై'' అంటూ చకచకా అక్కడ్నుంచి వెళ్లిపోయాడు రాజేష్ పర్సులోంచి కొట్టేసిన డబ్బును లెక్కబెట్టుకుంటూ.

రాజేష్‌కు నోట మాట రాక నోరెళ్ళపెట్టి కదలక మెదలక శిలాప్రతిమలా చూస్తుండిపోయాడు అప్పటికే కట్టెలా బిగుసుకుపోయిన జగదీష్‌ను ఊతకర్రలా పట్టుకుంటూ.

★

## పౌరాణిక సినిమా



పౌరాణిక పాత్రలు ధరించడంలో స్వర్గీయ ఎన్టీఆర్ తర్వాత చిరంజీవి సరైన నటుడని అల్లూ అరవింద్ భావిస్తున్నాడు. అందుకే మంచి పౌరాణిక చిత్రం చిరంజీవితో చెయ్యాలని ఎప్పటినుంచో అనుకుంటున్నాడు. 'అన్నమయ్య' చిత్రంతో నాగార్జునకు మంచి పేరు రావడంతో అల్లూ అరవింద్ కోరిక మరింత బలీయమైంది. ఈ మధ్యకాలంలో త్రిభాషా చిత్రంగా 'శ్రీ మంజునాథ' అనే చిత్రాన్ని మొదలు పెట్టడం, అందులో చిరంజీవి శివుడి పాత్ర ధరించడానికి కాల్‌షీట్స్ అడ్జెస్ట్ చేయడం, శివుడి పాత్ర గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగింది. ఈ చిత్రం హిట్ అయితే చిరంజీవితో పౌరాణిక చిత్రం తీయాలని అల్లూ అరవింద్ ఆలోచనలో వున్నాడు. అందుకు అర్జునుడు, కర్ణుడు ప్రధాన ఇతివృత్తంగా కథలు కూడా సిద్ధంగా వున్నాయట.

- శివానంద్. యస్

